క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి మండలంలోని గచ్చలవలస, చీపురుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం తలెత్తనుందని ఆర్‌ఈసీఎస్ ఏడీ బి.జగన్నాథం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో చీపురుపల్లి మండలంలోని పేరిపి, సంకుపాలెం, కరకాం, కెల్లపాలెం, గొల్లలపేట గ్రామాలకు, గరివిడి మండలంలోని బి.జి.పాలెం, అప్పన్నవలస, కాపుశంబాం, కొండశంబాం, మందిరవలస గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

18న ప్రత్యేక లోక్‌అదాలత్



న్యాయవాదులు, పోలీసులతో సమావేశమైన జడ్జి కనకలక్ష్మి

గజపతినగరం: స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 18న నిర్వహించనున్న ప్రత్యేక లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి కోరారు. స్థానిక సివిల్ కోర్టులో ఆమె న్యాయవాదులు, పోలీసులతో కోర్టులో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రాజీ కాదగని కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని వారిని చైతన్యపరచాలని చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రయాణికులకు తాగునీరు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి

వేపాడ: మండలంలో వల్లంపూడి బస్ స్టాండ్ వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది శుక్రవారం ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన



కొత్తవలసలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జోనల్ అధికారి అరుణకుమారి తదితరులు

కొత్తవలస/లక్కవరపుకోట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కొత్తవలస, లక్కవరపుకోట ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల జోనల్ ఇన్‌చార్జి, జిల్లా ఆడిట్ అధికారి బి.అరుణకుమారి శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఆమె వెంట కొత్తవలస సీఐ ఎస్.బాలసూర్యారావు, ఎల్.కోట తహసీల్దార్ టి.రామకృష్ణ, కొత్తవలస డీటీ రమేష్,ఆర్ఐ కిశోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా విడుదల



పోలింగ్ కేంద్రాల జాబితాను నోటీస్ బోర్డులో పెడుతున్న ఎంపీడీఓ రూపేష్

లక్కవరపుకోట: మండలంలోని పలు సెగ్మెంట్లలో ఎంపీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల ముసాయిదాను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె.రూపేష్ శుక్రవారం విడుదల చేశారు. సంబంధిత జాబితాను నోటీసు బోర్డులో పెట్టారు. కళ్లేపల్లి, ఖాసాపేట, కొట్యాడ సెగ్మెంట్లకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. కళ్లేపల్లిలో రెండు పోలింగ్ కేంద్రాలు, తామరాపల్లిలో ఒకటి, ఖాసాపేటలో రెండు, తలారిలో ఒకటి, కొట్యాడలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిపై రాజకీయపార్టీలు, ఓటర్లకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంకండి



దత్తిరాజేరు: మరడాం జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు



బొండపల్లి: ఎం.కొత్తవలసలోని జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

బొండపల్లి: గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను త్వరితంగా పూర్తి చేసి ఉగాది నాటికి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్ తెలిపారు. హౌసింగ్‌డేలో భాగంగా ఎం.కొత్తవలస గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని అన్నారు. నిర్మాణాలకు ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్,ఐరన్ అందిస్తోందని, లే అవుట్లలో అన్ని సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. ఎంపీడీఓ ఏ.వేదవతి, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, హౌసింగ్ ఏఈఈ రమణరాజు, ఏపీఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా బిల్లుల చెల్లింపు

దత్తిరాజేరు: ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి దశలవారీగా బిల్లులను ఎప్పటికప్పుడు ప్రభుత్వం చెల్లిస్తోందని హౌసింగ్ డీఈ సత్యనారాయణ చెప్పారు. హౌసింగ్ డే సందర్భంగా మరడాం గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఏఈ శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇళ్లు కావాల్సిన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని, పరిశీలించి మంజూరు చేస్తామని డీఈ చెప్పారు. సచివాలయ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి

గజపతినగరం: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలని ఉగాది నాటికి పూర్తి చేయాలని లబ్ధిదారులను హౌసింగ్ డీఈ సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ పప్పు సుదర్శనం కోరారు. హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని ఎస్.జి.ఆర్.పురంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం సందర్శించారు. లేఅవుట్లలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఏపీఓ సీహెచ్ రామారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ తాతబాబు తదితరులు పాల్గొన్నారు.



గజపతినగరం: ఎస్.జి.ఆర్.పురంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

టెంట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలి



వేపాడ: అంకాజోస్యులపాలెంలో వేతనదారులకు సూచనలిస్తున్న అధికారులు

వేపాడ: మండలంలోని అంకాజోస్యులపాలెంలో ఉపాధి పనులను ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కె.పట్నాయక్, పంచాయతీ విస్తరణాధికారి సీహెచ్ సూర్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ వేతనం అందుతుందని చెప్పారు. ఎండల తీవ్రత పెరిగినందున పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు , తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. అనంతరం నీలకంఠరాజపురంలో గ్రామసచివాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించడంతో పాటు సమస్యలపై ప్రజలుఅందించిన అర్జీల్లో ఎన్నింటిని పరిష్కరించారని సిబ్బందిని ఆరా తీశారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి గ్రీన్ అంబాసిడర్లకు సలహాలు అందజేశారు.

జాగ్రత్తలు తీసుకోండి

జామి: వేసవి నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ వేతనదారులకు జామి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్ ప్రేమ్‌కుమార్ సూచించారు. మండలంలోని జె.డి.వలస గ్రామంలో ఉపాధి వేతనదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం వంటివి వడదెబ్బ లక్షణాలని వివరించారు. అలాగే ప్రయాణాలు చేసే వారు వెంట గొడుగు తీసుకువెళ్లాలని, టోపీ లేదా చేతి రుమాలు వినియోగించాలన్నారు. రోజుకు అయిదు లీటర్ల నీరు తాగాలన్నారు. ఏఎస్ఎం చిన్నమ్మ, ఆరోగ్య సహాయకులు సన్యాసినాయుడు, ఆశ కార్యకర్త, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



జామి: జె.డి.వలసలో వేతనదారులకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్‌ప్రేమ్‌కుమార్

శిక్షణను వినియోగించుకోండి



శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

శృంగవరపుకోట: స్కిల్ హబ్‌లో వివిధ అంశాలపై పొందిన శిక్షణను అభ్యర్థులు వినియోగించుకోవాలని పలువురు వక్తలు అన్నారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ఎస్‌డీసీ కో–ఆర్డినేటర్ జి.ఈరన్న నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌లో మూడునెలల క్రితం ప్రారంభమైన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా ఉపాధి అధికారి డి.అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో స్కిల్‌హబ్‌లు ఏర్పాటు చేసి మూడు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తోందన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోవిందరావు మాట్లాడుతూ ఇచ్చిన శిక్షణతో అందుబాటులో ఉన్న ఉద్యోగాలతో ముందు ఉపాధి పొంది, తద్వారా జీవితంలో ఎదిగే ప్రయత్నం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల యువత అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

మహిళా లోకానికి స్ఫూర్తి సావిత్రీబాయి పూలే



లక్కవరపుకోట: సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థినులు



చీపురుపల్లి: సావిత్రీబాయి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు

లక్కవరపుకోట: ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే మహిళాలోకానికి స్ఫూర్తిప్రదాతఅని, మహిళల హక్కుల సాధనకు, వారి చదువుకోసం ఆమె చేసిన కృషి ఎనలేనిదని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్ పాత్రో అన్నారు. జమ్మాదేవిపేట సమీపంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయిపూలే వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సావిత్రీబాయిపూలే చిత్రపటానికి విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సావిత్రీబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి

చీపురుపల్లి: సమాజంలో అసమానతలు పోవాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవడమే ప్రధాన మార్గమని వందేళ్ల క్రితమే చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతీరావుపూలే, సావిత్రీబాయి పూలే దంపతులని బీజేపీ ఉపాధ్యాయ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇల్లా సత్యనారాయణ అన్నారు. పట్టణంలో ఆ పార్టీ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గద్దే బాబూరావు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని శుక్రవారం నిర్వహించా రు. సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీజేపీ కోనసీమ జిల్లా కోశాధికారి చేకూరి రమేష్‌వర్మ, కోనసీమ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గోడవల్లి రాంబాబు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన



కొత్తమార్లాపల్లిలో జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

లక్కవరపుకోట/కొత్తవలస: ఎల్.కోట మండలంలోని లింగంపేట క్లస్టర్ కొత్తమార్లాపల్లిలో, కొత్తవలస మండలం వీరభద్రపురం గ్రామా ల్లో సబల సంస్థ ఆధ్వర్యంలో 'ఇంటింటా విత్తనాలు.. మడి మడిలో నవధాన్యాలు' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నవధాన్యాల సాగు, ప్రకృతి వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, ద్రవ, ఘన జీవామృతాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తాము సాగు చేసిన పంటల నుంచే విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా చేయడం వల్ల ఖర్చు తగ్గుతుందన్నారు.కార్యక్రమంలో సబల కో– ఆర్డినేటర్లు కె.ఈశ్వరరావు, బి.గోవిందరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌ఈసీఎస్ విలీనం అన్యాయం

చీపురుపల్లి: గ్రామీణ విద్యుత్ సహకార సంఘం(ఆర్‌ఈసీఎస్)ను ఏపీఈపీడీసీఎల్‌లో విలీనం చేయడం ద్వారా ఇక్కడి రైతులకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. పట్టణంలో శుక్రవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 10 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉంటే చీపురుపల్లి ఆర్‌ఈసీఎస్ పరిధిలోనే 10 వేల కనెక్షన్లు ఉన్నాయన్నారు. రైతులకు ఇంతలా ఉపయోగపడే ఆర్‌ఈసీఎస్‌ను ఏపీఈపీడీసీఎల్‌లో ఎలా విలీనం చేస్తారని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత

గజపతినగరం రూరల్: మండలంలోని గంగచోళ్ల పెంట గ్రామానికి చెందిన గీతకార్మికుడు అడివయ్య గత నెల 16వ తేదీన చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బీమా రూ.5 లక్షలు, ఎక్స్‌గ్రేసియా రూ.5లక్షలను త్వరగా అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో పిల్లి నూకరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ కొలుసు రూపావతి, సర్పంచ్ సంగమయ్య తదితరులు ఉన్నారు.

సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ తరఫున ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో, కార్యాలయాల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్ర ఓటర్లను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కొత్తవలస మండల కేంద్రంలో, ఎస్.కోట పట్టణంలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని పట్టభద్రులకు వివరించారు. విశాఖ పరిపాలనా రాజధానిగా, ఇండస్ట్రియల్ హబ్‌గా, ఎదిగేందుకు ఉత్తరాంధ్రులవాణి దేశవ్యాప్తంగా వినిపించేందుకు సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. ఎస్.కోట మండలం వీరనారాయణం గ్రామంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మెరకముడిదాం, చీపురుపల్లి గుర్ల, గజపతినగరం, ఎల్.కోట మండలాల్లోని గ్రామాల్లో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం చేశారు.

– శృంగవరపుకోట, కొత్తవలస, చీపురుపల్లిరూరల్, మెరకముడిదాం, గుర్ల, గజపతినగరం



శృంగవరపుకోట: ఎస్.కోటలో గ్యాడ్యుయేట్‌ను ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు,తదితరులు



కొత్తవలస: వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తదితరులు



మెరకముడిదాం: మెరకముడిదాంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గజపతినగరం: గజపతినగరంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



లక్కవరపుకోట: ఎల్.కోట ఉన్నత పాఠశాల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తదితరులు



గుర్ల: గుజ్జింగివలసలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



శృంగవరపుకోట: వీరనారాయణంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు



చీపురుపల్లిరూరల్: జి.ములగాంలో ప్రచారం నిర్వహిస్తున్న మండల నాయకులు

ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి

దత్తిరాజేరు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను మండలంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తహశీల్దార్ రమేష్ శుక్రవారం తెలిపారు. ఇప్పటికే 35 గ్రామ పంచాయతీల్లోని 1,240 మంది పట్టభద్ర ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీని బీఎల్‌ఓలు పూర్తి చేశారని చెప్పారు. మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌ల వద్ద సదుపాయాలు కల్పించామని వివరించారు.

రూ.36 లక్షలతో గొడౌన్ నిర్మాణం



రూఫ్ లెవెల్‌కు చేరుకున్న గొడౌన్ నిర్మాణం

దత్తిరాజేరు: పోరలి గ్రామంలోని కొండ సమీపంలో ఎరువులు,విత్తనాల నిల్వకోసం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.36 లక్షల నాబార్డ్ నిధులతో గొడౌన్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఏఈ సింహాచలం శుక్రవారం తెలిపారు. మండల రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు సరఫరా చేసేందుకు వీలుగా ఈ గొడౌన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు మరమ్మతులు



గర్భాం-గరివిడి రోడ్డులో చేపడుతున్న మరమ్మతులు

మెరకముడిదాం: మండలంలోని గర్భాం –గరివిడి ప్రధాన రహదారికి ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గోతులను క్రషర్ బుగ్గితో పూడ్చుతున్నారు. మరమ్మతులు చేపడుతుండడంతో వాహన చోదకులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.